ANDHRA JYOTI, VIJAYAWADA Regd No H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

★★★ Telephones : 74212, 74343

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు పై	పోస్టుద్వారా రు పై
ఒక నెలకు	5-40	6-00
మూడు నెలలకు	16-20	18-00
ఆరు నెలలకు	31-40	35-00
ఏడాదికి	62-80	70-00

సర్క్యులేషన్ మేనేజరు, 'ఆంధ్రజ్యోతి' పో బా నెం 712 — విజయవాడ-10.

సంపుటి 14
సంచిక 235

విజయవాడ, ఫిబ్రవరి 28, 1974 గురువారం

6 పేజీలు
18 పైసలు

సంపూర్ణ ఆరోగ్యంపొందండి

నరముల బలహీనతకు శుక్ర నష్టమునకు శీఘ్ర స్కలనమునకు ప్రత్యేక మందులతో చికిత్స చేయబడును

పెండ్లిముందు-పెండ్లితర్వాతసంప్రదించండి

డా॥ రాయ్ గుప్త రోగముల నివారణ నిపుణులు

గాంధినగరం-అలంకార్ టాకీస్ ఎదుట-విజయవాడ-3 ఫోన్ : 74658

సంప్రతింపువేళలు ఉ॥ 8 నుండి రాత్రి 9-30 వరకు

| ఆదివారం ఆస్పత్రి పనిచేయును |

ఏప్రిల్ నుంచి రైలు ఛార్జీల, రవాణా రేట్ల హెచ్చింపు

వచ్చే ఏడాదికి అదనంగా 136.38 కోట్ల మేరకు ఆదాయం రాగలదని అంచనా

మూడవ తరగతితోసహా అన్ని రకాల ఛార్జీల పెంపు : ప్లాట్‌ఫారమ్ టికెట్ 50 పైసలు

బొగ్గుతోసహా పెక్కు వస్తువుల రవాణాపై అదనపు భారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27—

రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోకసభలో 1974—75 వ సంవత్సరపు బడ్జెట్టును ప్రవేశపెడుతూ రైల్వే ఛార్జీలు, రవాణా రేట్లను హెచ్చించాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనల ఫలితంగా ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే వచ్చే ఏడాదిలో మొత్తం 136 38 కోట్ల రూపాయల మేరకు అదనపు ఆదాయం లభించగలదని అంచనా వేస్తున్నట్టు ఆయన ప్రకటించారు

బొగ్గు రవాణారేటు పెరుగుదల ఫలితంగా 39 33 కోట్ల రూపాయల మేరకు అదనపు ఆదాయం లభించగలదని అంచనా వేస్తున్నట్టు మంత్రి వెల్లడించారు

హెచ్చించిన రైల్వేఛార్జీలు, రవాణా రేట్లు ఈ సంవత్సరం ఏ పిలిఫంచి అమలులోకి రాగలవని మంత్రి తెలియజేశారు

రవాణా రేట్లలో పెరుగుదలనుంచి ఆహారధాన్యాలను మినహాయించినట్టు శ్రీ మిశ్రా వెల్లడించారు

రైల్వే ఛార్జీల రేట్లలో పెరుగుదల నుంచి సీజన్ టిక్కెట్లు గలవారిని మినహాయించడమన్నట్టు ఆయన తెలిపారు

మూడవ తరగతితో సహా అన్నిరకాల ఛార్జీల హెచ్చింపు

మూడవ తరగతి ప్రయాణాలతో సహా అన్ని రకాల ఛార్జీలనూ హెచ్చించడం జరిగిందని మంత్రి తెలియజేశారు

ఈ బడ్జెట్టు ప్రతిపాదనలు ఇంకా 52 70 కోట్ల మేరకు లోటును తీర్చి చేయలేకుండా మిగిల్చినట్టు ఆయన తెలిపారు

ఇది కాకుండా రోజ్కం సర్చార్జీ పన్ను హెచ్చుకొనడంలో 63 26 కోట్ల రూపాయల మేరకు తగ్గుదల కూడా వున్నట్టు ఆయన తెలిపారు

ఎయిర్ కండిషన్డ్ చెయిర్‌కార్ ఫస్ట్ క్లాస్ ఛార్జీల రేట్లు టికెట్లకు రెండు రూపాయలనుంచి ఎదిహేను రూపాయల వరకు పెరగనున్నట్టు ఆయన తెలియజేశారు

రైల్వే బడ్జెట్టులో ప్రతిపాదనల వివరాలు ఇవి

పార్సిల్స్‌పై, లగేజిపై అదనపు ఛార్జీల హెచ్చింపు

పార్సిల్స్‌పై లగేజ్‌పై స్టాంపుడ్యూటీ ఛార్జీ రేటు అయిదు శాతంనుంచి ఎదిహేను శాతం వరకు అధికమైనాయి అయితే ఇప్పటి అదనపు ఛార్జీలో పెరుగుదలనుంచి ఎండ్లు మినహాయించబడినాయి పాలు మినహాయించబడ్డాయి

రైల్వేల కాలప్రవర్తన సంవత్సరం బడ్జెట్టు మొత్తం 09 75 కోట్ల లోటుతో సమాప్తమౌతుంది

ఏ సి. సి., ఎగ్జిక్యూటివ్ ఛార్జీలలో హెచ్చింపు

ఏ సి. సి., ఎగ్జిక్యూటివ్ క్లాస్ రేట్లు మూడవవంతు టికెట్లకు ఎదిహేను రూపాయల నుంచి 160 రూపాయల వరకు పెంచబడ్డాయి

ఇదేవిధంగా రెండు రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో ప్రయాణాలపై కూడా రిజర్వేషన్ అధికం కానున్నాయి

మూడవ తరగతుల రైల్వే ఛార్జీల రేట్లలో హెచ్చింపు ఫలితంగా మొత్తం 4 44 కోట్ల రూపాయల మేరకు అదనపు ఆదాయం లభించగలదని భావిస్తున్నారు

ఈ ప్రతిపాదనల ప్రకారం ప్రస్తుతం

శ్రీ ఎల్. ఎన్. మిశ్రా

అమలులో వున్న రైల్వే ఛార్జీల రేట్లలో [illegible]

బొగ్గు రవాణాపై అదనపుభారం

బొగ్గు రవాణా రేటులో పెరుగుదల ఫలితంగా 39 33 కోటి రూపాయల మేరకు అదనపు రాబడి సిద్ధించగలదని అంచనా వస్తున్నారు ఇతర సరకుల వస్తువుల నుంచి రాగల మొత్తం అదనపు ఆదాయం 44 89 కోట్ల రూపాయల మేరకు వుండగలదని భావిస్తున్నారు

మూడవ తరగతి కనీసపు రేటు హెచ్చింపు

మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో కనీసపు ఛార్జీల రేట్లు 20 పైసల నుంచి 30 పైసలకు పెంచడానికి పథకాలు

మూడవ తరగతి ఛార్జీలలో పెరుగుదల

మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో మూడవ తరగతి టికెట్లకు రద్దు 50 కిలోమీటర్ల దూరాన్ని మించినప్పుడు 50 పైసల వరకు పెంచబడినాయి ఆ విధంగా రెండు కూడా దూరాన్ని బట్టి అందరివారిగా అధికమౌతాయి

మూడవ తరగతి రైలు టికెట్ ఛార్జీలో గణనీయ పెరుగుదల ఎదిమిది రూపాయల వరకు ఎగబడుతుంది

మూడవ తరగతి ఛార్జీల రేట్లు పెంచిన ఫలితంగా ఏడాదికి అదనంగా 18 06 కోట్ల రూపాయలు పుంజుకుంటుందని భావిస్తున్నారు

ప్లాట్‌ఫారం టికెట్టు రేటు 50 పైసలకు హెచ్చింపు

ప్లాట్‌ఫారం టికెట్ రేట్లు ఇప్పుడు 20 పైసలు బదులు 50 పైసలకు పెరుగుతుంది

ఈ ఫలితాలన్నీ ఫలితంగా రైల్వేలకు అదనంగా 136 38 కోటి రూపాయల ఆదాయం లభించినప్పటికి వచ్చే సంవత్సరం

ఎన్నడు లేనంతగా రైల్వే ఎ.సి. ఛార్జీల హెచ్చింపు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 27— అప్పర్ కె. ఎయిర్ కండిషన్డ్ క్లాస్ టిక్కెట్లు [illegible] హెచ్చింపు 1974-75 రైల్వే బడ్జెట్‌లో [illegible] జరిగింది

[illegible] ఛార్జీలు [illegible] ప్రయాణీకులు ఇప్పుడు 600 రూపాయలు [illegible] ఇంటర్ ఎయిర్ రేటు 871 రూపాయలకు ఎ సి [illegible] రేటు 174 నుంచి 110 కి పెంచారు

[illegible] న్యూఢిల్లీ [illegible] ఎయిర్ ఎ ఎ చార్జీ 460 రూపాయలకు రూపాయలు పెంచారు లోగడ 149 మైలుకు ఎ సి థ్రీ టైర్ చార్జీ 120 నుంచి 144 రూపాయలకు పెంచారు

న్యూఢిల్లీ [illegible] ఎ సి ఎగ్జిక్యూటివ్ క్లాస్ 587 రూపాయలకు చేరుకు ఇప్పుడు 431 [illegible] అయింది

ఎ సి ఫస్ట్ క్లాస్‌లో [illegible] నుంచి 133 రూపాయల [illegible]

[illegible] మూడవ తరగతి చార్జ (ఎక్స్‌ప్రెస్ మెయిల్) 61-50 రూపాయలు అవుతుంది ప్రస్తుత చార్జీ 50 50

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో శ్రీ సి. బి. గుప్తా ఓటమి

పలితాలు ప్రకటించిన అయిదు స్థానాలలో కాంగ్రెసుపార్టీకి నాలుగు, బి. కె. డి. కి ఒకటి

లక్నో ఫిబ్రవరి 27— ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో ఇప్పటివరకు ఫలితాలు ప్రకటించిన స్థానాలలో కాంగ్రెసు అభ్యర్థులు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పంథా కాంగ్రెసు నాయకుడు శ్రీ సి బి గుప్తా ఓడిపోయారు

నేటి రాత్రి 8-30 గంటలకు ఫలితాలు ప్రకటించిన అయిదు స్థానాలలో కాంగ్రెసు వారి వల్లు స్థానాలు గెలుచుకొనగా బి కె డి ఒక్క సీటు సంపాదించింది

శ్రీ సి. బి. గుప్తా పరాజయం

ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పంథా కాంగ్రెస్ అగ్రనాయకుడు శ్రీ సి బి గుప్తా లక్నో కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి ఓడిపోయారు ఆయనపై పోటీచేసిన బి.కె.డి అభ్యర్థి [illegible] — [illegible] పొందారు

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నారాయణ్ దాస్ మోహర్‌లాల్ గంజ్ నియోజకవర్గం నుంచి తన సమీప బి. కె. డి అభ్యర్థి శ్రీ పంథ్ మంత్రి ఎస్ గుర్దిలింగ్లేర్ (కాంగ్రెసు) లార్ డెహేలి కాంగ్రెస్ అభ్యర్థి హనుమాన్ ప్రసాద్‌పై 1800 ఓట్ల మెజారిటీతో గెలిచారు ఇది గోండాలో కూడా బి కె డి స్థానం

కర్నల్‌గంజ్ నియోజకవర్గం నుంచి జరిగిన చతుర్ముఖ పోటీలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ శివానంద వేదియాల్ తన సమీప పంథా కాంగ్రెస్ ప్రత్యర్థిపై 19 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు

బరోడా గ్రామీణ నియోజకవర్గం నుంచి ఎన్నికైన కాంగ్రెసు అనుసరుడు శ్రీ గోవిందదాయ్ బాపూభాయ్‌పటేల్ తన రాజీనామా పత్రాన్ని గుజరాత్ అసెంబ్లీ స్పీకర్‌కు సమర్పించారు

బి. కె. డి. విజయం

బిల్సోర్ షెడ్యూల్డు కులాల నియోజకవర్గం నుంచి బి. కె. డి అభ్యర్థి శ్రీ మోతీ

మణిపూర్ పీపుల్స్ పార్టీ బలం పెరుగుదల

ఇంఫాల్ ఫిబ్రవరి 27— మణిపూర్ అసెంబ్లీకి ఇంతవరకు ప్రకటించిన 39 స్థానాలలోను మణిపూర్ పీపుల్స్ పార్టీకి 14 కాంగ్రెసు ఎనిమిది పీపీఐకి మూడు హెచ్చిస్తుపారికి రెండు ఇండిపెండెంట్లకు 11 లభించాయి

అలిముద్దిన్ ఎమత్వంలో అభివృద్ధి కాంగ్రెసు ఎనిమిది పి. కె. డి అభ్యర్థి శ్రీ పంథ్ మంత్రి ఎస్ గుర్దిలింగ్లేర్ (కాంగ్రెసు) తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి హనుమాన్ ప్రసాద్‌పై 1800 ఓట్ల మెజారిటీతో గెలిచారు ఇది గోండాలో కూడా బి కె డి స్థానం

కర్నల్‌గంజ్ నియోజకవర్గం నుంచి జరిగిన చతుర్ముఖ పోటీలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ శివానంద వేదియాల్ తన సమీప పంథా కాంగ్రెస్ ప్రత్యర్థిపై 19 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు

బరోడా గ్రామీణ నియోజకవర్గం నుంచి ఎన్నికైన కాంగ్రెసు అనుసరుడు శ్రీ గోవిందదాయ్ బాపూభాయ్‌పటేల్ తన రాజీనామా పత్రాన్ని గుజరాత్ అసెంబ్లీ స్పీకర్‌కు సమర్పించారు

గుంటూరు-మాచెర్ల రైల్వేలైను బ్రాడ్‌గేజ్‌గా మార్పు

నడికుడి-బీబీనగర్ రైలు మార్గం నిర్మాణం ప్రారంభించనున్నట్టు మంత్రి వివరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 27— గుంటూరు నుంచి మాచర్ల ఎరికుపుకు మీటర్ గేజ్‌ని బ్రాడ్‌గేజ్‌గా మార్చి ప్రతిపాదనను 1974-75 లో చేపట్టనున్నట్టు రైల్వే మంత్రి శ్రీ ఎల్ ఎన్ మిశ్రా నేడు బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు

1974-75 లో ఎక్కడ రైలు మార్గాలను కొత్తగా నిర్మించాలి

న్యూఢిల్లీలో రోహతక్ నుంచి లోనీవరకు కొత్తగా బ్రాడ్‌గేజ్ రైలుమార్గాన్ని నిర్మిస్తారు

ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి నుంచి బీబీనగర్‌కు కొత్తగా బ్రాడ్‌గేజ్ రైలుమార్గం నిర్మాణం చేపడతారు

హైదరాబాద్, సికింద్రాబాద్ సెక్షన్‌ల అభివృద్ధి

హైదరాబాద్, సికింద్రాబాద్ సెక్షన్‌ల అభివృద్ధికి 41 69 లక్షలు కేటాయించినట్టు మంత్రి తెలిపారు

మద్రాసు—విజయవాడ మార్గం విద్యుదీకరణ

మద్రాసు—విజయవాడ రైల్వే విద్యుదీకరణను త్వరితగతిని కొనసాగించనున్నట్టు మంత్రి తెలిపారు

ఫ్రెంచిప్రభుత్వం రాజీనామా

పారిస్ ఫిబ్రవరి 27— ప్రెసిడెంట్ పొంపిడూ ప్రధానిగా గల ప్రెంచి ప్రభుత్వం రాజీనామాచేసినట్టు మంత్రివర్గం సమావేశానంతరం విద్యామంత్రి బోనోవ్ పాండనెట్ ప్రకటించారు

మణిపూర్ ఎన్నికల ఫలితాలు

మణిపూర్ ఫిబ్రవరి 27— మణిపూర్ శాసనసభ ఎన్నికలలో నేటి రాత్రి 8-30 గంటలకు వారీ లభించిన ఫలితాలు ఈ క్రింది విధంగా వున్నాయి

మొత్తం స్థానాలు	60
ప్రకటించిన స్థానాలు	39
కాంగ్రెసు పార్టీ	8
పీ ఎ ఐ	3
ఎస్ [illegible]	2
ఎం ఎ పి	11
ఇండిపెండెంట్లు	15

రైల్వే బడ్జెట్టు సంగ్రహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27—

రైల్వేల మంత్రి శ్రీ ఎల్ ఎన్ మిశ్రా లోకసభలో నేడు ప్రతిపాదించిన 1974—75 బడ్జెట్టు సంగ్రహ స్వరూపమిది

	బడ్జెట్టు అంచనాలు 1973-74	సవరించిన అంచనాలు 1973-74	బడ్జెట్టు అంచనాలు 1974-75	
మొత్తం ట్రాఫిక్ రసీదు	1162.40	1263.20	1170.00	1437.10
పార్సిల్ సరఫరా వ్యయం	856.63	915.20	933.02	1148.37
అదనపు రిజర్వేషన్ రుసుము కేటాయింపు	110.00	110.00	110.00	115.00
పెన్షన్ నిధికి కేటాయింపు	16.00	16.00	16.00	16.00
ఎకరం పద్దుల వ్యయం	15.56	17.48	17.15	18.90
మొత్తం	997.99	1066.76	1101.15	1298.27
సాధారణ రిజర్వు నిధికి డివిడెండ్	164.43	196.47	68.85	128.88
నికరంపు మిగులు (+) లేదా నికర లోటు (—)	+2.32	+23.86	—99.15	—52.10
ఆదాయ వ్యయాల నిష్పత్తి	84.6%	83%	93%	87%

ఒరిస్సా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

శ్రీమతి నందిని సత్పతి, శ్రీ మెహతాబ్‌ల ఎన్నిక

ప్రకటించిన 13 స్థానాలలో కాంగ్రెసుకు 7

భువనేశ్వర్ ఫిబ్రవరి 27— ఒరిస్సా అసెంబ్లీకి జరిగిన మధ్యంతరం ఎన్నికలలో నేటిరాత్రి 8 30 గంటలకు ఫలితాలు ప్రకటించిన పది స్థానాలలో కాంగ్రెసుపార్టీ ఐదు స్థానాలు గెలుచుకొనగా ఐదు స్థానాలు ప్రతిపక్షాలకు దక్కాయి

ప్రతిపక్షాలలో స్వతంత్ర పార్టీ రెండు స్థానాలు ఉత్కళ్ కాంగ్రెసు మూడు స్థానాలు గెలుచుకున్నాయి

మచిండా లెజిస్లేటివ్ స్థానానికి కాంగ్రెసు పార్టీ దక్కించుకోనడంతో పోటీ స్వతంత్ర పార్టీ మధ్య కదనరంగమైన కదనరంగాన్నికూడా గెలుచుకున్నది అయితే ఉపఎన్నికలో నియోజకవర్గాన్ని ఉత్కళ్ కాంగ్రెసుకు కోల్పోయింది

ఇప్పటికి ప్రకటించిన ఫలితాలలో ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందిని సత్పతి మరొక మాజీ ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్‌లు గెలుపొందారు

శ్రీమతి నందినీసత్పతి విజయం

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీసత్పతి గెలుపొందారు

హరేకృష్ణ మెహతాబ్ గెలుపు

మరొక మాజీ ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ భువనేశ్వర్ నియోజకవర్గంనుంచి తన సమీప ప్రత్యర్థిని ఏ ఐ అభ్యర్థిని నాలుగువేల ఓట్ల మేరకు ఓడించారు

స్వతంత్రపార్టీ అభ్యర్థి ఎన్నిక

ఛాన్సిపాట్నా నియోజకవర్గం నుంచి స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ మోహన్ ఎల్నాయక్ ఎన్నికైనారు ఆయన తన సమీప ప్రత్యర్థి శ్రీ గజానన్ నాయక్ (కాంగ్రెసు)పై 8495 ఓట్ల మేరకు ఓడించారు పూర్వం కూడా ఇది స్వతంత్రపార్టీ స్థానమే

లెజిస్లేటివ్ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ హేమానందా బిస్వాల్ ఎన్నికైనారు ఆయన త్రికోణ పోటీలో స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ రామేశ్వర్ సింగ్ నాయక్‌పై 3042 ఓట్లతో ఓడించారు

మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ గోవింద మూండా (స్వతంత్ర) కియోంఝార్ నియోజకవర్గం నుంచి ఎన్నికైనారు

జాజ్పూర్ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ప్రేమానంద్ కాలో ఎన్నికైనారు.

ఉత్కళ్ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నంకా కన్నయ్య పల్హాంగిరి నియోజకవర్గం నుంచి ఎన్నికైనారు

ఒరిస్సా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

భువనేశ్వర్ ఫిబ్రవరి 27— ఒరిస్సా అసెంబ్లీలో నేటి రాత్రి 8 30 గంటలకు పార్టీల బలాబలాలు ఈ క్రింది విధంగా వున్నాయి

మొత్తం స్థానాలు	147
ప్రకటించిన స్థానాలు	13
కాంగ్రెసు పార్టీ	7
స్వతంత్రపార్టీ	3
ఉత్కళ్ కాంగ్రెసు	3
కమ్యూనిస్టు పార్టీ	
మార్క్సిస్టుపార్టీ	
ఇండిపెండెంట్లు	
ఇతరులు	

యు. పి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

లక్నో, ఫిబ్రవరి 27— ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీలో నేటి రాత్రి 8-30 గంటలకు పార్టీల బలాబలాలు ఈ క్రింది విధంగా వున్నాయి

మొత్తం స్థానాలు	425
ప్రకటించిన స్థానాలు	5
కాంగ్రెసు పార్టీ	4
ఎంపీ కాంగ్రెసు	
జనసంఘ్	
దాంతియ క్రాంతిదళ్	1
కమ్యూనిస్టు పార్టీ	
సోషలిస్టు పార్టీ	
సంయుక్త సోషలిస్టు పార్టీ	
మార్క్సిస్టు పార్టీ	
ఇండిపెండెంట్లు	
ఇతరులు	

శ్రీమతి పార్వతీకృష్ణన్ ఎన్నిక

కోయంబత్తూరు ఫిబ్రవరి 27— కోయంబత్తూరు నియోజకవర్గంనుంచి లోకసభకు జరిగిన ఉపఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని శ్రీమతి పార్వతీకృష్ణన్ విజయాన్ని పొందారు ఆమె తన సమీప ప్రత్యర్థి శ్రీ ఎస్ వి లక్ష్మణన్ (పాతకాంగ్రెసు) 2 507 ఓట్ల మెజారిటీతో ఓడించారు

పుదుచ్చేరిలో అన్నా డి.ఎం.కె.-సి.పి.ఐ. మంత్రివర్గం ఏర్పాటుకు అవకాశాలు

ఒక మార్క్సిస్టు, ఒక ఇండిపెండెంట్ మద్దతు లభించగలదట

పుదుచ్చేరి ఫిబ్రవరి 27— పుదుచ్చేరి అసెంబ్లీలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లభించలేదు

అసెంబ్లీలో మొత్తం 30 స్థానాలున్నాయి అన్నా డి ఎం కె 21 స్థానాలకు పోటీ చేసింది పుదుచ్చేరి అసెంబ్లీలో పెద్ద పార్టీగా అన్నా డి ఎం కె వచ్చింది అన్నా డి ఎం కె కు 12 స్థానాలు లభించాయి

అన్నా డి ఎం కెతో ఎన్నికల పొత్తు పెట్టుకొన్న కమ్యూనిస్టు పార్టీకి రెండు స్థానాలు లభించాయి

పాత కాంగ్రెసు కొత్త కాంగ్రెసు కలసి ఎన్నికలలో పోటీచేశాయి ఈ రెండు పార్టీలకు 12 స్థానాలు వచ్చాయి కాంగ్రెసుకు ఎడు స్థానాలు వచ్చాయి

లోగడ పుదుచ్చేరిలో అధికారం ఎక్కువసేపు డి ఎం కె కు రెండు స్థానాలు మాత్రమే వచ్చాయి

పార్టీకి కమ్యూనిస్టు పార్టీకి ఒక సీటు డి ఎం కె సమర్థించిన మరొక ఇండిపెండెంట్ గెలుపొందారు

పుదుచ్చేరి అసెంబ్లీలో పార్టీల బలాబలాలు మొత్తం స్థానాలు 30 ప్రకటించిన స్థానాలు 30 అన్నా డి ఎం కె 12 కాంగ్రెసు 7, పాత కాంగ్రెసు 5 సీపీఐ 2 మార్క్సిస్టు పార్టీ 1 డి ఎం కె 2 ఇండిపెండెంట్ (డి ఎం కె బలపర్చినది) 1

ఎరికాల్ ప్రాంతంలోని ఆరు స్థానాలకు మామే మాహే సానాలకు అన్నా డి ఎం కె కైవసం చేసుకొంది మిగిలిన రెండు స్థానాలు కాంగ్రెసుకు డి ఎం కె కు చెరొకటి లభించాయి

కడచిన ఎన్నికలలో నాలుగు స్థానాలు డి ఎం కెకు మూడు స్థానాలు కాంగ్రెసుకు వచ్చాయి అప్పుడు ఈ ప్రాంతంలో ఎనిమిది స్థానాలుండేవి బాటిలంక్యా ఇప్పుడు అదనపు లగ్గింపబడ్డాయి

అన్నా డి ఎం కె ఒక్కటే ఎక్కువ స్థానాలు పొందినప్పటికి మధ్యాహ్న వేళ్ళ కొద్ది కార్యక్రమం గురించి శ్రీ ఎం జి రామచంద్రన్‌తో సంప్రతింపులు జరుపుతోంది

పుదుచ్చేరిలో ప్రస్తుతం రాష్ట్రపతి పాలన అమలులో వుంది

గవర్నర్ సంప్రదింపులు అన్నా డి ఎం కె అధ్యక్షుడు పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు వెలువడినవెంటనే ఆయన చెన్నపట్నం నుంచి పుదుచ్చేరి వచ్చారు

ఆయన ఆదివారం ఉదయం పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు వెలువడినవెంటనే అన్నా డి ఎం కె అధ్యక్షుడు ఎం జి రామచంద్రన్‌తో సంప్రతింపులు జరుపుతారు

పుదుచ్చేరిలో ప్రస్తుతం రాష్ట్రపతి పాలన అమలులో వుంది

గవర్నర్ సంప్రదింపులు అన్నా డి ఎం కె అధ్యక్షుడు పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు వెలువడినవెంటనే ఆయన చెన్నపట్నం నుంచి పుదుచ్చేరి వచ్చారు

ఆయన ఆదివారం ఉదయం పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు వెలువడినవెంటనే అన్నా డి ఎం కె అధ్యక్షుడు ఎం జి రామచంద్రన్‌తో సంప్రతింపులు జరుపుతారు

పుదుచ్చేరిలో ప్రస్తుతం రాష్ట్రపతి పాలన అమలులో వుంది

గవర్నర్ సంప్రదింపులు అన్నా డి ఎం కె అధ్యక్షుడు

1974 ఫిబ్రవరి 28 గురువారం	1974 మార్చి 1 శుక్రవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ షష్ఠి ఉ॥ 10 53 తరజీ ఉ॥ 9 00 వర్జ్యం రా॥ 8 35 నుంచి 10 09 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ ఏ పమి ఉ॥ 9 21 కృత్తిక ఉ॥ 8 11 వర్జ్యం రా॥ 11 45 నుంచి 12 57 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

పుదుచ్చేరి ఫలితాలు

నాగభూమిలోవలె పుదుచ్చేరిలో కూడా మొన్నటి ఎన్నికలలో ఏ పార్టీకి మెజారిటీ రాలేదు. అక్కడవలె ఇక్కడ కూడా అధికారపక్షం ఓడిపోయింది.

అయితే, నాగభూమిలో పెద్ద పార్టీగా ఎన్నికైన యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ కొంతమంది ఇండిపెండెంట్లను కలుపుకుని మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయగలిగింది పుదుచ్చేరిలో కూడా ఇంతే జరగవచ్చు.

ముప్ఫయి మంది సభ్యులుగల అసెంబ్లీలో అన్నా డి ఎం కె గెలుచుకున్న స్థానాలు పన్నెండు అది సమర్థించిన కమ్యూనిస్టు పార్టీకి రెండు స్థానాలు లభించాయి. ఒక స్థానం సంపాదించిన మార్క్సిస్టు పార్టీ, ఒక ఇండిపెండెంట్ సభ్యుడు అన్నా డి ఎం.కె.ను సమర్థించవచ్చునట కనుక అన్నా డి.ఎం కె పార్టీకే మంత్రివర్గ నిర్మాణావకాశం కనిపిస్తున్నది

పుదుచ్చేరి ఎన్నికలలో ముఖ్యంగా చెప్పుకోవలసిన విషయం అధికారపక్షమైన డి ఎం కె పూర్తిగా చిత్తుగా ఓడిపోవడం. ఇరవై ఆరు స్థానాలకు అది అభ్యర్థులను నిలబెట్టగా రెండు స్థానాలను మాత్రమే అది గెలుచుకోగలిగింది దానికి ఓటర్లలో గల ఫలితంగా ఈ స్థానాల సంఖ్య సూచించడం లేదనుకోండి ఇరవైఆరు నియోజకవర్గాలలో దానికి నూటికి ఇరవై వంతులకు పైగా ఓట్లు పడ్డాయి అన్నా డి ఎం కె పార్టీకి 21 నియోజకవర్గాలలో నూటికి సుమారు ఇరవై ఏడు వంతుల వరకు ఓట్లు పడ్డాయి అయినా, డి ఎం కెకు వచ్చిన స్థానాలు రెండు మాత్రమే కాగా, అన్నా డి.ఎం కె కు పన్నెండు లభించాయి

ఓట్ల శాతం ఎలా వున్నా పుదుచ్చేరిలో డి ఎం కె దాదాపుగా తుడిచిపెట్టుకుపోయిందనిపించె పరిస్థితిలో పడడం విశేషమే. తమకు మెజారిటీ రాగలదని ఆ పార్టీ నాయకులైనా ఆశించలేదు. కాని, ఇంత ఘోరంగా తమ పార్టీ ఓడిపోగలదని వారే కాదు, ఎవరూ ఊహించి వుండరు. ఈ పరిణామం తమిళనాడులో అధికారంలో వున్న ఆ పార్టీ ప్రతిష్ఠనుకూడా దెబ్బతీయగలదనే భావించవచ్చు.

పోతే, అన్నా డి.ఎం.కె. మాతృ సంస్థ నుంచి చీలిపోయి కొత్తగా అవతరించిన పార్టీ. సిద్ధాంత విషయికంగా రెండు డి.ఎం.కె. లకు పెద్దగా భేదం లేదు. కేవలం వ్యక్తిగత వైషమ్యాలను పురస్కరించుకునే డి. ఎం. కె. రెండు పార్టీలుగా చీలిపోవడం జరిగింది. అయినప్పటికీ, ఏడేళ్లుగా తమిళనాడులో అధికారంలో వున్న డి ఎం కె. తన పూర్వ ప్రతిష్ఠను చాలవరకు కోల్పోయింది. ఇప్పుడు పుదుచ్చేరి ఫలితాలతో అది తన ప్రతిష్ఠను మరింతగా కోల్పోవ తప్పదు. అన్నా. డి. ఎం. కె. దిండిగల్ ఉప ఎన్నికలో పొందిన విజయం కేవలం చెదురువాటుగా సాధించినట్టిది కాదని పుదుచ్చేరి ఎన్నికలలో నిరూపించుకున్నది దీనితో తమిళనాడులో దాని ప్రతిష్ఠ ఇనుమడించగలదని భావించవచ్చు.

ఇక కాంగ్రెసుపార్టీ రద్దయిన అసెంబ్లీలో తన కెన్ని స్థానాలుండేవో అన్నింటినే తిరిగి సంపాదించుకున్నది. సంస్థా కాంగ్రెసు మరి రెండు స్థానాలను ఎక్కువగా సంపాదించుకున్నది రెండు కాంగ్రెసులు కలిసి మొత్తం అన్ని స్థానాలకు పోటీచేశాయి. శ్రీ కామరాజ్ వ్యక్తిగత ప్రతిష్ఠవల్ల రెండు కాంగ్రెసుల ఫ్రంట్ మెజారిటీ సంపాదించుకోగలదని ఎవరైనా ఆశపెట్టుకుని వుంటే వారికి ఆశాభంగమే మిగిలింది. అయితే, రెండు కాంగ్రెసులు కలిసి పోటీ చేయకపోతే ఈపాటి స్థానాలైనా వచ్చేవి కావేమో

మంత్రివర్గ నిర్మాణావకాశం అన్నా డి.ఎం.కె కు లభించవచ్చు కాని, అసెంబ్లీలో ప్రస్తుతపు బలాబలాలను బట్టి అది ఎంతకాలం సుస్థిరంగా కొనసాగగలదనేది చెప్పలేము కడచిన డిసెంబరులో ఫరూక్ మారికర్ నాయకత్వానగల డి. ఎం. కె. మంత్రివర్గం పతనానికి కారణం ముగ్గురు డి. ఎం. కె. సభ్యులు అన్నా డి. ఎం. కె. లో చేరడమే నని ఈ సందర్భంలో గుర్తుపెట్టుకోవాలి.

రైల్వే బడ్జెట్టు

(1 వ పేజీ తరువాయి)

మూడు రూపాయలవరకు పెరుగుతాయి టు.టయర్ కోచ్‌లలో ఛార్జీలు ఒక్కొక్క రాత్రి ప్రయాణానికి నాలుగుంచి అయిదు రూపాయలకు పెరుగుతాయి.

రిజర్వేషన్ ఛార్జీల పెరుగుదల

రిజర్వేషన్ ఛార్జీలు ఎ సి. సి చెయిర్ కారుకు 50 పైసలనుంచి ఒక రూపాయికి పెరుగుతాయి ఫస్టుకానుకు ఒక రూపాయి నుంచి రెండురూపాయలకు ఎయిర్ కండిషన్డు క్లాస్‌కు ఒక రూపాయినుంచి అయిదు రూపాయలకు పెరుగుతాయి.

మూడవ తరగతి రిజర్వేషన్‌ల విషయంలో రెట్లు పెరుగుదల వుండదు.

తెలంగాణా వంటచెరకు, బొగ్గు, చెరకు ఉప్పు, కాకినాయి, సిమెంట్, దివ్వెల, పంచదార, కిరోసిన్, డీజెల్ ఆయిల్, పెట్రోల్, దుక్కిఇనుము, ఇనుము ఉక్కు, మడి ప్రత్తి, శుద్ధిచేసిన నూనె, అపిశనూనె కాగితం, యూరియా, మాంగనీస్ రవాణా రేట్లు హెచ్చుతాయి

కాంట్రాక్టుమెంట్ ఛార్జీలు క్వింటాల్‌కు 25 పైసలు కనిష్ఠ రేటుగా, 50 పైసలు గరిష్ఠపు రేటుగా పెరుగుతాయి ప్రస్తుతం ఈ రేటు పదినుంచి ఇరవై పైసలవరకు మాత్రమే వున్నాయి

బొగ్గు రవాణారేటు టన్నుకు 60 పైసల నుంచి 1.50 రూపాయలకు అధికమౌతాయి.

ప్రతిపాదనకు అంతరాయం

రైల్వేమంత్రి శ్రీ ఎల్ ఎన్ మిశ్రాకు వ్యతిరేకంగా ప్రతిపక్షసభ్యులు అభ్యంతరం తీసికొని రావడంతో బడ్జెట్ ప్రవేశపెట్టడానికి కొన్ని నిమిషాలు ఆలస్యమైంది

నుదురుని ఓయోజకవర్గంలో కాపనపక్షపాతి పోటీచేసున్న ముఖ్యమంత్రికి సహాయంగా ఓటర్లపై ఎలుకుబడిని ఉపయోగించే విధిత్తం రైళ్ళను రద్దుచేసినందుటపై వాయిదా తీర్మానానికి తామ నోటీసు ఇచ్చినట్లు జనసంఘం సభ్యుడు శ్రీ వాజ్‌పాయి పేర్కొన్నాడు

డీజిల్ ఇంజన్లను ప్రవేశపెట్టే యోచన

పెట్రోలు కొరత కారణంగా డీజిల్ ఇంజన్లను ప్రవేశపెట్టాలన్న అభిప్రాయాన్ని విరమించుకోవడంలేదని శ్రీ మిశ్రా హామీ ఇచ్చారు.

అంటితో పనిచేసే ఇంజన్లను ఈదశలో తీసివేయడంవల్ల రైలు మార్గాల శక్తిని పెంచడానికి, వాటిని నిర్వహించడానికి వ్యయం ఎక్కువ కాగలదని. అందువల్ల డీజిల్ ఇంజన్లను ప్రవేశపెట్టే యోచనను విరమించడం ఆర్థికంగా సమంజసం కాదని ప్రాథమిక పరిశీలనలో పెల్లడైనట్టు ఆయన వివరించారు.

రైల్వే కార్మిక సంఘాల ఎన్నికల విధానం

రైల్వేలలో విస్తృతమైన, బహుళసమ్మతమైన కార్మిక సంఘాలను ఎన్నిక చేయడానికి రహస్య ఓటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టవలెనన్న అభిప్రాయంతో ఆయన ఏకీభవించారు.

"పని చేయనిదే జీతంలేదు" అన్న విధానాన్ని అనుసరించదలచినట్లు. ఉద్యోగులు అక్రమంగా సమ్మెలకు దిగినట్లయితే ఇతర క్రమశిక్షణ చర్యలతోబాటు ఈ పద్ధతి కూడా గైకొనదలచినట్లు ఆయన వివరించారు

ఐదవ ప్రణాళికలో 2350 కోట్ల వ్యయం

1978-79 నాటికి 30 కోట్ల టన్నుల మేరకు సరుకుల రవాణా జరగాలన్న లక్ష్యంతో అయిదవ ప్రణాళికలో 2350 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టాలని రైల్వే శాఖ నిర్ణయించింది

శ్రీ మిశ్రా బడ్జెట్ ప్రవేశపెడుతూ ప్రస్తుతం రిజర్వు అవుతున్న సరకుల నాలుగు కంటె 50 శాతం అధికంగా అందజేసే లక్ష్యం నిర్ణయించడం జరిగిందని అన్నారు.

స్లీపర్ ఛార్జీల హెచ్చింపు

స్లీపర్ ఛార్జీలు పెంచిన ఫలితంగా మూడవ తరగతి ప్రయాణం ఛార్జీ హెచ్చింపు సామాన్యమే అయినా దూర ప్రయాణాలు చేసేవారిపైన వ్యయభారం పడింది

మూడవ తరగతి స్లీపర్‌లో ప్రయాణం చేసేవాడు మొదటి రాత్రికి 4 రూపాయలు, తర్వాత ప్రతిరాత్రికి రూపాయి, టు.టైర్‌లో ప్రయాణం చేసేవారు ప్రతి రాత్రికి నాలుగు రూపాయలు చెల్లిస్తున్నారు.

కొత్త ఛార్జీల ప్రకారం త్రీ టైర్‌లో మొదటి రాత్రికి అయిదు రూపాయలు ప్రతి రాత్రికి మూడు రూపాయలు టు-టైర్‌లో ప్రతి రాత్రికి అయిదు రూపాయలు చెల్లించాలి.

ప్రవాదంలో నష్టపోయిన వారికి పరిహారం. భద్రత ప్రయోజనాలను సమకూర్చడానికి కలిగించే లక్ష్యంతో ఈ సంవత్సరం ఎప్రిల్ మొదటి తేదీనుంచి ప్రత్యేక నిధిని ఏర్పాటుచేస్తున్నట్లు మంత్రి శ్రీమిశ్రా ప్రకటించారు

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ కె ఆంటోనీ ప్రస్తుతం తమరాష్ట్రం ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని పోగొట్టగలవలెనంటే ప్రభుత్వం కొత్త దృక్పథాన్ని, దూరదృష్టిని ప్రదర్శించాలని మరింతగా కోరుతూ అన్న

విద్యార్థుల సమ్మె కొనసాగింపు

విజయవాడ, ఫిబ్రవరి 27— రాష్ట్ర విద్యాశాఖ మంత్రి విద్యార్థులకు పరీక్షల విషయంపై కొన్ని నిబంధనలను సడలించినా స్థానిక హైస్కూలు విద్యార్థులు ఆ హామీలను తిరస్కరిస్తూ ఉరేగింపు జరిపారు.

నేడు కూడా పట్టణంలోని హైస్కూలు విద్యార్థులు తరగతులను బహిష్కరించారు.

పటమట హైస్కూల్ పదవ తరగతి విద్యార్థుల సమ్మె

విజయవాడ ఫిబ్రవరి 27—ఎస్. ఎస్ సి రిపబ్లిక్ పరీక్షలు. తొమ్మిదవ తరగతి నిలిపివేతతో జరుపుతున్నారని. గత సంవత్సరం ప్రత్యేక అంధ్రోద్యమంవలన తొమ్మిదవ తరగతిలో బోధన సరిగా జరగలేదని. అందుచేత ఈ సంవత్సరం పబ్లిక్ పరీక్షలో తొమ్మిదవ తరగతి సిలబస్‌ను తీసివేయవలసిందిగా కోరుతూ 21 వ తేదీనుంచి పటమట హైస్కూలు పదవ తరగతి విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

"గుజరాత్ అసెంబ్లీని వెంటనే రద్దుచేయాలి"

ప్రధానికి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ విజ్ఞప్తి : మరి అయిదుగురు ఎం. ఎల్. ఎ.ల రాజీనామా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26— రాష్ట్రంలో పరిస్థితి రసాభాసం జరగకుండా నివారించడానికి రాష్ట్ర అసెంబ్లీని వెంటనే రద్దు చేయాలని గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కోరినట్టు తెలుస్తున్నది.

లెజిస్లేచర్ పార్టీలో శ్రీ చిమన్‌భాయ్ పటేల్‌కు ఇప్పటికి చెప్పుకోదగినంత బలం కలదని. శ్రీ పటేల్ అనుయాయులు వచ్చే కొద్ది రోజులలో అసెంబ్లీ నుంచి రాజీనామా చేసే అవకాశం లేకపోలేదని గుజరాత్ కాంగ్రెసు వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు

గుజరాత్‌లో అందోళన కేవలం విద్యార్థులకు, అధ్యాపకులకు మాత్రమేపరిమితమై లేదని. దానికి ప్రజల మద్దతు కలదని కూడా ప్రధానికి శ్రీ పటేల్ చెప్పినట్టు తెలుస్తున్నది.

మరి అయిదుగురు ఎం. ఎల్. ఎ. ల రాజీనామా

గుజరాత్ అసెంబ్లీని రద్దుచేయాలన్న ప్రజల కోర్కెకు అనుగుణంగా నేడు మరి అయిదుగురు శాసనసభ్యులు, తమ సభ్యత్వానికి రాజీనామాలు సమర్పించారు వీరిలో ఇద్దరు కాంగ్రెసు శాసనసభ్యులుకాగా ముగ్గురు జనసంఘ్ సభ్యులు

మాజీమంత్రి రాజీనామా

గుజరాత్ మాజీ మంత్రి శ్రీ ధాకర్ భాయ్ పటేల్ కూడా నేడు సభ్యత్వానికి రాజీనామా చేశారు.

స్పీకర్ ఇప్పటికి మొత్తం 23 మంది శాసనసభ్యుల రాజీనామాలను ఆమోదించారు.

బ్రోచ్ జిల్లాలో నేడు జరిగిన దౌర్జన్య చర్యలలో ఒక బాలుడు మరణించాడు.

దేశ విచ్ఛిత్తికి దారితీసే రాష్ట్రాల స్వయంప్రతిపత్తి ప్రచారం: రాజ్యసభలో మంత్రి శ్రీ బారువా హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26— రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తిపేరుతో ఎట్టి ప్రచారం జరిగినా అది దేశ విచ్ఛిన్నానికి దారితీయగలదని పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ దేవకాంత్ బారువా నేడు రాజ్యసభలో హెచ్చరించారు.

రాష్ట్రపతి ప్రసంగానికి అభినందనలు తెలియజేసే తన్నులో ఆయన జోక్యం చేసుకుంటూ, సాంఘిక, ఆర్థిక రంగాలలో శీఘ్రమైన మార్పులు తీసుకురావడం కోసం రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు ఇవ్వాలని చేసిన సూచనకు తీవ్ర అభ్యంతరం తెలిపారు

భాషలు చాలా వున్నా, ఇండియా ఒక్కటేనని ఆయన అన్నారు. రాష్ట్రాలకు అధికార వికేంద్రీకరణ జరగాలని. అయితే అది జాతీయత ప్రాతిపదికగా జరగరాదని శ్రీ బారువా ఉద్ఘాటించారు.

భూపేష్ గుప్తా విజ్ఞప్తి

సి పి. ఐ సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తా ప్రసంగిస్తూ ప్రస్తుత గుజరాత్ సంఘటనలో పోలీసు కాల్పులపైన, మాజీ మంత్రుల అవినీతి ఆరోపణలపైన దర్యాప్తుకు రెండు సంఘాలు నియమించాలని సూచించారు.

దేశానికి వ్యతిరేకంగా దుష్టశక్తుల యత్నాలు

దేశం సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఈ దశలో కొన్ని బలమైన శక్తులు దేశానికి వ్యతిరేకంగా కుట్రపన్నుతున్నాయని లోక సభలో ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కరణ్ సింగ్ అన్నారు.

హింస, దౌర్జన్యం మన శత్రువులకు సహాయపడతాయని ఆయన అన్నారు.

హైదరాబాద్ ఎల్. ఐ. సి. ఉద్యోగుల సభ ముగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 27— జీవిత బీమా సంస్థ హైదరాబాద్ డివిజన్ ఉద్యోగుల 18వ వార్షిక మహాసభ మొన్నటితో ఇక్కడ ముగిసింది

ఈ సభకు 90 మంది ప్రతినిధులు 25 బ్రాంచీలనుంచి హాజరైనారు.

పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

పుదుచ్చేరి, ఫిబ్రవరి 27— పుదుచ్చేరి శాసనసభకు ఎన్నికలలో పార్టీల బలాబలాలు ఈ క్రింది విధంగా వున్నాయి:

మొత్తం స్థానాలు	30
ప్రకటించిన స్థానాలు :	30
అన్నా డి ఎం కె :	12
కాంగ్రెసు	7
సంస్థా కాంగ్రెసు.	5
కమ్యూనిస్టు :	2
డి. ఎం. కె :	2
మార్క్సిస్టు :	1
ఇండి పెండెంట్లు:	1

వియ్యం ప్రొక్యూర్‌మెంట్‌లో వైఫల్యం

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27— రాజకీయ వార్తలలో విభేదాలు. మార్కెట్ ధరకు, ప్రొక్యూర్‌మెంట్ ధరకు గణనీయమైన వ్యత్యాసం. కొన్ని ప్రాంతాలలో ఉత్పత్తి తగ్గుదల వియ్యం ప్రొక్యూర్‌మెంట్‌లక్ష్యాన్ని సాధించడంలో విఫలమవడానికి కొన్నికారణాలుగా కేంద్ర వ్యవసాయ శాఖ సేట్ మంత్రి శ్రీ ఎ పి. షిండే నేడు రాజ్యసభలో పేర్కొన్నారు.

శ్రీ యోగేంద్రశర్మ (సి. పి. ఐ) తదితరులు అడిగిన పెక్కు ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ, ప్రొక్యూర్‌మెంట్ యంత్రాంగాన్ని కూడా మెరుగుపరచివలసిన అవసరం వుందని మంత్రి అంగీకరించారు.

ప్రొక్యూర్‌మెంట్‌ను ఎలా జేయాలనే విషయం రాష్ట్రాలకు విడిచిపెట్టామని అన్నారు. లెవీ విధింపుకు కేంద్రం సుముఖంగా వున్నదని అన్నారు.

ఖరీఫ్‌సంట కాలంలో ప్రొక్యూర్‌మెంట్ సంతృప్తికరంగా వున్నదని. 30 లక్షల టన్నుల మేరకు జరిగిందని. 50 లక్షలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొన్నామని మంత్రి అన్నారు

మహిళలే లేని పుదుచ్చేరి అసెంబ్లీ

పుదుచ్చేరి, ఫిబ్రవరి 26—పుదుచ్చేరి అసెంబ్లీలో ఈసారి మొత్తం సభ్యులు పురుషులే కావడం ఒక విశేషం. పోటీ చేసిన ఇద్దరు మహిళలు శ్రీమతి సరస్వతి సుబ్బయ్య (సి పి ఐ). శ్రీమతి సి.ఎస్. ఇందులక్ష్మి నేడు ఓడిపోయారు.

రద్దయిన అసెంబ్లీలో ఒకే ఒక మహిళా సభ్యురాలు. శ్రీమతి ఎం. వీరమ్మాళ్ ఈసారి పోటీ చేయలేదు. గతంలో ఆమె పెద్దూలు కులాల నియోజకవర్గం ఎంపికం నుంచి సభ్యురాలుగా వ్యవహరించారు.

తాలూకా స్థాయినుంచి తెలుగుభాష వాడకం

ఉగాదినుంచి ప్రారంభం: ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు ఫిబ్రవరి 27— తెలుగు ఉరూ భాషలను సహనంగా చూడడం అలవాటుచేసుకోవలసి వస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇక్కడి అధికార భాషకు సంబంధించిన రెండవ ప్రాంతీయ మహాసభను ప్రారంభిస్తూ తెలియచేశారు.

అన్ని సందర్భాలలోను తెలుగులోనే మాట్లాడాలని తన ఉద్దేశమని. తెలుగు భాషకు తగినంత ప్రాముఖ్యం ఇవ్వకపోవడం జరుగుతున్నదని. ఇది విచారకరమని ఆయన అన్నారు

చాలమందికి తెలుగులో బాగా మాట్లాడే శక్తి వున్నప్పటికీ వారు ఇంగ్లీషులోనే మాట్లాడితే ఒక గొప్ప (ఫ్యాషన్) అని భావించడం వున్నదని. ఈ విధంగా అంటున్నందుకు తనను మరొక విధంగా అర్థం చేసుకొనవద్దని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాధికారిగా ఉయుక్తి దయ్యే ప్రతి వ్యక్తి తెలుగు నేర్చుకొని వుండాలని. పనులో ఇంగ్లీషులో మాట్లాడాలని ఎవరిని మనం పత్తిడి చేయరాదని ఆయన అన్నారు.

వచ్చే ఉగాది నాటినుంచి తాలూకా స్థాయినుంచి తెలుగు భాషలోనే పరిపాలనా వ్యవహారాలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటించారు.

తనను సంబంధించినంతవరకు తాను సర్వదా తెలుగులోనే మాట్లాడాలన్న ఉద్దేశంలో వున్నానని ఆయన స్పష్టంచేశారు.

మరి అవసరమైతేనే ఇంగ్లీషులో మాట్లాడడం జరుగుతుందని అన్నారు

ఆయన భాషావాదాల గురించి ప్రస్తావించి ఉదాహరణకు రైల్వేసేవన్‌ను ధూమశకటాలు అగు స్థలంగా పేరు మార్చితే అ మాట ఎబ్బెట్టుగా వున్నట్టు కనబడుతుంది అని ఈ మాదిరి అనువాదాలు అర్థంలేనివని అన్నారు.

అవసరమైన మార్పులు తీసుకొనిరావడానికి ఒక భాషా కమిషన్‌ను నియమించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు

పరుగు రాష్ట్ర రాజ్యభాషా ప్రచార సమితి అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహిస్తూ కాలాంతరాన్నయినుంచి సచివాలయం స్థాయివరకుగల అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోను తెలుగు భాషను ప్రవేశపెట్టాలని అన్నారు.

కాలేజీలలో తెలుగు మీడియంలో చదివి తీసుకున్న విద్యార్థులకు ఎటువంటి విద్యాశాఖలో నేకాక అన్ని శాఖలలోను ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆయన సూచించారు.

తెలుగు మీడియంలో డిగ్రీలు తీసుకున్న ఎట్లభిద్రులు ముందిపాలిటీలు. జిల్లా పరిషత్తులు. సమితుల పరిపాలనా వ్యవహారాలను తెలుగులో సమర్థవంతంగా నిర్వహించగలరన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

రాజ్యభాష ప్రచార సమితి ఉపాధ్యక్షులు శ్రీమతి ఇందిరాదేవి కార్య అధికార భాషా సమస్యను దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మొదలోగాని లేక కనీసం భాషా ప్రయుక్త రాష్ట్రాల అవతరణ సమయంలోగాని పరిష్కరించివుంటే బాగుండేది అని అన్నారు.

శ్రీ యుతులు వి పి రామచారి (ఎం. ఎల్ సి.), డి. వి సుబ్బారావు, వాసిలాల గోపాలకృష్ణయ్య, వేమూరి ఆంజనేయశర్మ, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ టి వి సుబ్బారెడ్డి. విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు మాట్లాడారు.

రాయలసీమ జిల్లాలకు చెందిన సుమారు వందమంది ప్రతినిధులు సభకు హాజరయ్యారు

ఉద్యమం ఉధృతికి జూనియర్ డాక్టర్ల నిర్ణయం

హైదరాబాదు, ఫిబ్రవరి 27— ఏమైనా చేస్తున్న జూనియర్ డాక్టర్లకు నాపిభూతి తెలిపేందుకు సిగ్ అనిస్టేంటి పద్ధతి నేడు సర్జిక్యాడీలు ధరించి అనుపత్రులలో పని చేశారు.

నేడిక్కడ సహకారమైన జూనియర్ డాక్టర్ల సంఘం రాష్ట్ర కార్యవర్గం కూడా ఉద్యమాన్ని ఉధృతంచేయాలని నిర్ణయించింది తమపట్ల సానుభూతిచూపిన వైద్యులకు. విద్యార్థులకు కార్యవర్గం కృతజ్ఞతలు తెలియచేసింది.

జూనియర్ డాక్టర్లు నేటికి ఏడు రోజులుగా సమ్మెచేస్తున్నారు

రిజర్వుబ్యాంకు మాజీ గవర్నర్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ ఫిబ్రవరి 26 వ తేదీన మాట్లాడుతూ ఆర్థికాభివృద్ధి కోసం ప్రణాళికలు వేయడంకంటే వాటిని అమలుపరచడంలోనే మనపని కోతనీయంగా వైఫల్యాన్ని పొందినట్టు తెలియజేశారు.

పంజాబ్ ఎన్.జి.ఓ.ల కరవుభత్యం హెచ్చింపు

లోటు బడ్జెట్ ప్రతిపాదన

చండీగఢ్, ఫిబ్రవరి 27— మొత్తం 38 కోటి 30 లక్షల లోటుతో 1974-75 వ సంవత్సరానికి ఎంతాది శాసనసభలో నేడు బడ్జెట్ ప్రవేశపెట్టారు.

అయితే ఈ బడ్జెట్‌లో క్రొత్త పన్నులు ఏమీ ప్రతిపాదించలేదు.

బడ్జెట్టును ఆర్థిక మంత్రి శ్రీ హన్స్‌రాజ్ భర్త ప్రవేశపెట్టారు.

కరవుభత్యం హెచ్చింపు

నెలకు తొమ్మిది వందల రూపాయిలలోపు జీతం తీసుకొనేవారందరికి ఈ సంవత్సరం జనవరి నుంచి మూడునుంచి నాల్గుశాతం కరవుభత్యం ప్రకటించింది

నెల్లూరు బ్యాంకిలో దొంగతనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు ఫిబ్రవరి 27— నెల్లూరు ట్రంకురోడ్డు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకిలో గడ్డితెలియని ఒకవ్యక్తి డబ్బురట్టడానికి వచ్చిన మరొక వ్యక్తి నుంచి 4080 రూపాయలు అపహరించుకొని పోయాడు.

నెల్లూరు స్టాండరు మెటల్ ప్రోడక్ట్సు చెందిన వ్యక్తి డబ్బు కట్టడానికి బ్యాంకికి వచ్చాడు. నెలమీద చిలర డబ్బులు ఎక్కువని దృష్టి మరల్చాడు. కిందపడిన చిల్లర తీసికొనడానికి ప్రయత్నించగా ఆగంతకుడు డబ్బు తీసుకొని ఎర్రగా నాటట

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సంగ్రహ వార్తలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26— ప్రస్తుతం మన దేశంలో వ్యాప్తిస్తున్న అష్టనిసాన్ అధ్యక్షుని ప్రత్యేక దూత మహ్మద్ నియామ్‌కు ప్రధాని శ్రీమతి గాంధి నేడు రాష్ట్రపతి భవన్‌లో విందు ఇచ్చారు శ్రీ నియామ్ మధ్యాహ్నం శ్రీ జగ్‌జీవన్ రామ్‌తో చర్చలు జరిపారు. అయిన శ్రీ స్వర్ణసింగ్‌తో 28 వ తేదీన మూడవ దఫా చర్చలు జరుపుతారు

శ్రీ కేవల్ సింగ్ విదేశ పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26— విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కేవల్ సింగ్ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో ఎర్పాటు సమిత్రం నేడు బయలుదేరి వెళ్ళారు. శ్రీ సింగ్ తమ పర్యటనలో ఆయా దేశాల విదేశాంగ శాఖలతో చర్చలు జరుపుతారు. అయిన వెంట సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. వి మెనన్, అధిక సహకారదారుడు శ్రీ శ్రీనివాసన్ కూడా వున్నారు. శ్రీ సింగ్ బృందం త్వరలో ఫిజి వెడతారు.

విన్సెంట్ ఫెర్రర్ పై నిషేధపు ఉత్తర్వు

హైకోర్టుచే కొట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 27— విదేశస్థుడైన విన్సెంట్ ఫెర్రర్ దాఖలు చేసుకున్న రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ చిన్నపరెడ్డి అనుమతించారు. అనంతపురం జిల్లా దాటి వెళ్లేందుకు శ్రీ ఫెర్రర్ ముందుగా అనుమతి తీసుకోవాలని అనంతపురం జిల్లా రెవిన్యూ అధికారి కడచిన డిసెంబరు 24 న జారీచేసిన ఉత్తర్వును కొట్టి కొట్టివేసింది

జిల్లా రెవిన్యూ అధికారి ఉత్తర్వు నిరంకుశమైనదిగా పేర్కొంటూ. శ్రీ ఫెర్రర్ కోర్టులో సవాలు చేశారు.

విదేశీయులకు సంబంధించిన నిబంధన 11 ప్రకారం, వారి అధికారులకు విదేశీయుల కార్యకలాపాలను అదుపు చేసే అధికారంపున్నప్పటికీ, నిరంకుశంగాను, విశ్వాస రాహిత్యంతోనుచేసే ఉత్తర్వు చట్టం ముందు అందరూ సమానులేనన్న సూత్రానికి విరుద్ధమని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈ విధమైన ఉత్తర్వు, ప్రాథమిక హక్కులకు భంగంకలిగించేదిగా కోర్టులో సవాలుచేసేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆయన వివరించారు.

డి అర్. ఓ జారీచేసిన ఉత్తర్వు నిరంకుశమైనదిగా భావించి. రిట్ పిటిషన్‌ను అనుమతించి, ఉత్తర్వును కొట్టివేసింది

శ్రీనివాసాచారికి తిరిగి ఉద్యోగం

ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు ఆదేశం

("ఆంధ్రజ్యోతి" హైకోర్టు ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 27— రాష్ట్ర ప్రభుత్వ పునరావాస శాఖ మాజీ కమిషనర్ శ్రీ వి. శ్రీనివాసాచారిని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం చేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ అయన హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయమూర్తి సి. మాధవరెడ్డి నేడు అనుమతించారు.

పిటిషనర్‌కు వెంటనే ఉద్యోగం ఇవ్వవలసిందిగా కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ప్రభుత్వం గత జూలైలో తనను సస్పెండుచేసిందని. ఇప్పటివరకు తనపై ఆరోపణలను దర్యాప్తు చేయలేదని పిటిషనర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంలోని పెక్కుమంది ఉన్నతాధికారులు వారిపై పెక్కు ఆరోపణలున్నప్పటికీ ఉన్నత స్థానాలలో వున్నారని శ్రీనివాసాచారి పేర్కొన్నారు

శ్రీనివాసాచారి యెడల విచక్షణ ఎందుకు చూపించవలసి వచ్చిందని కోర్టు ప్రశ్నించింది ఆయనను తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవాలని కూడా ఆదేశ

వైద్యశాఖ కార్యాలయాలలో పని స్తంభన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 27— రాష్ట్ర ఆరోగ్య వైద్యశాఖ కార్యాలయంలో మరి, ఇతర అనుబంధ కార్యాలయాలలోను పని పూర్తిగా స్తంభించిపోయింది.

డైరెక్టరుగా శ్రీ ఎస్. ఆర్. వి. స్వామి బధిలీ వార్తలను ప్రకటించగానే మంత్రి శ్రీ కాజమల్లు ఆదేశాలపేరిట ఈ శాఖలో కొన్ని వందలమంది ఉద్యోగులు, అధికారులు ఇష్ట కలగాపులగంగా బదిలీ చేశారు.

ఈ సందర్భంలో కొన్ని విభాగాలలో అధికారులుంచి వ్యూహపరక అందరు బదిలీ అయ్యారు. వారి స్థానాలలో అందరు కొత్త వారు వచ్చారు. వారికి ఏ కార్యక్రమం ఎవరిలో, ఏ పైళ్లు ఎక్కడ వున్నదో తెలియకుండా పోయింది.

ఏది సంవత్సరాలుగా మలేరియా శాఖలో పనిచేసిన అధికారులు, ఉద్యోగులు ఇప్పటికీ అక్కడ పనిచేస్తున్నారు. అక్కడి వారికి పై లేరియా విభాగానికి, అందులో పనిచేస్తున్నవారికి పర్యటనలు, వైద్యుల వ్యవహారాల విభాగానికి కలగాపులగంగా ఎవరికి ఏ విధులు తెలుసునని వివరణలేకుండా బదిలీ జీవోలు తెలిపింది.

రాష్ట్ర వైద్యశాఖ అధికారి కార్యాలయం పనిచేసే తీరు గురించి చాలా కాలంగా ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. అందువల్ల ఈ బదిలీలు జరిగాయి.

క్షేత్రస్థాయిలో కీలకమైన పదవులలో ఉన్న ఎవరికైన అయితే ఏ విధులు ఇస్తేనో వారు మాత్రం స్థానచలనం లేకుండా కొనసాగుతున్నారు.

కృష్ణా జలాలపై అవార్డులో లోపాలు

కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళినట్టు

కర్నూలు సభలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఫిబ్రవరి 27— ఆంధ్రప్రదేశ్ లోని మూడు ప్రాంతాల మధ్య నీళ్ళ పంపిణీ జరిపేందుకు కృషి చేయగలనని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న ఇక్కడి జిల్లాపరిషత్ సభ్యుల సమావేశంలో పేర్కొన్నారు.

రాయలసీమ, తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల ప్రజలకు సమానావకాశాలు వుండగలవని ఆయన హామీ ఇచ్చారు.

రాయలసీమ ప్రజల కష్టాలు తనకు తెలుసునని, మూడు ప్రాంతాలకు సరిసంపదించిన విషయాలలో కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించగలనని అన్నారు.

నాగార్జునసాగర్, శ్రీశైలం, పోలవరం వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కూడా కృషి చేయగలనని ముఖ్యమంత్రి అన్నారు.

జోరాల ప్రాజెక్టు

మహబూబ్‌నగర్ జిల్లాలోని జోరాల ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టుకు వరదలను సమకూర్చడం ఇరిగిగలదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

గాజులదిన్నె ప్రాజెక్టు

కర్నూలు జిల్లాలోని గాజులదిన్నె ప్రాజెక్టు పూర్తి చేయడానికి తోడ్పడగలనని ముఖ్యమంత్రి అన్నారు.

ఆత్మకూర్ వద్ద కాలువలోని వరదనీళ్ల స్వామి ప్రాజెక్టు వివరయంగూడా కూడా పూర్తితో పరిశీలించగలనని ఆయన అన్నారు.

పంటాయకట్టుపై వ్యవహారాలను గురించి వచ్చేనెల 30 వ తేదీన హైదరాబాద్ సమావేశంలో తర్చించడం జరుగుతుందని అన్నారు.

ఎరువులు

ఎరువుల సమస్యను గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించి, జిల్లా, మండల స్థాయిలలో కమిటీలను ఏర్పాటుచేయగలనని, పాస్ బుక్కులద్వారా ఎరువుల సరఫరా జరగగలని అన్నారు. ఈ కమిటీలలోని ఏ సభ్యుడైనా అక్రమంగా వ్యవహరిస్తే అట్టి వారిని తొలగించడానికి కూడా కూడా వెనుకాడనని అన్నారు.

అభివృద్ధిని గురించి ప్రస్తావించి, ఈ విషయం పదే పదే చెప్పేవారు ఇతరులకు ఆదర్శంగా వుండాలని అన్నారు.

కృష్ణా నదీజలాల అవార్డు

కృష్ణా నదీజలాల అవార్డులో కొన్ని లోపాలున్నాయని, ఆ లోపాలను కేంద్ర పరిధి వారుండల కాల దృష్టికి తీసుకొచ్చామని, ఈ లోపాల తొలగింపుకు కృషిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు.

కృష్ణా నదీజలాల విషయంలో రాష్ట్రానికి నష్టం జరగకుండా చూడగలమని హామీ ఇచ్చారు.

అవార్డును పార్లమెంటు ఆమోదించిన పిదప, కృష్ణానది జలాలను గరిష్ఠ ఎత్తిపోతల పథకాలలో వినియోగించే పనికాలము ఆమోదం జరగవలసిన అన్నారు. అన్ని ప్రాంతాలకు కృష్ణానది జలాలలో న్యాయమైన వాటా వచ్చేందుకు కృషిచేయగలమని అన్నారు.

ఆనుపత్రుల అభివృద్ధి

అయిదవ పంచవర్ష ప్రణాళికలో కొన్ని ఆనుపత్రులు, విద్యాలయాల పంపిణీలను ప్రాధాన్యతనిచ్చి కలుపు వున్నవాటిని అభివృద్ధిపరచడానికి కృషి జరగగలదని ముఖ్యమంత్రి అన్నారు.

కర్నూలు జనరల్ ఆసుపత్రిలో అంటు రోగుల వార్డుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ప్రకాశం జిల్లా జయంతి ఉత్సవ కమిటి ఇతర సంస్థల విరాళాలతో ఈ వార్డును నిర్మిస్తున్నారు.

సాయిబాబానగర్ కాలనీకి ముఖ్యమంత్రి శ్రీకారంలోత్సవం చేశారు.

జయంతిపురంలో లంబాడితండా వారి 80 ఇండ్లు దగ్ధం

విజయవాడ, ఫిబ్రవరి 27— కృష్ణాజిల్లా జగ్గయ్యపేటకు సమీపాన వున్న జయంతిపురంలో నిన్న మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించి లంబాడితండాకు చెందిన 80 ఇండ్లు, 70 జొన్న గడ్డెలాములు పూర్తిగా దగ్ధమైపోయినట్టు తెలియవచ్చింది.

మా రాధమ్మ పెళ్లికి విచ్చేసి

ఎవరూ ఊహించని ఏడు పేటల పాటల హారాన్ని మా రాధమ్మ మెడలో అలంకరించి అందరినీ ఆశ్చర్యపరచిన ఓ గేయకవి

డా॥ సి. నారాయణరెడ్డి !

నేడు కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి అందుకుంటున్నారా !

ఇవే మా అభినందనలు

ఎప్పటికైనా నోబుల్ బహుమతి అందుకోవాలని ఆశిస్తూ మనసారా అభినందించే

రాధమ్మ పెళ్లి

పెద్దలు, పిన్నలు, మన వాళ్ళందరు.

గొప్ప సదవకాశము

1-3-74 నుండి 14-3-74 వరకు మాత్రము

విజయవాడ – శ్రీ దుర్గాకళామందిరంలో

విజయవారి చిత్రములు ప్రదర్శించబడును.

1, 2 తేదీలు — పాతాళ భైరవి
3, 4 ,, — పెళ్ళిచేసి చూడు
5, 6 ,, — గుండమ్మ కథ
7, 8 ,, — జగదేకవీరుని కథ
9, 10 ,, — మిస్సమ్మ
11, 12 ,, — అప్పుచేసి పప్పుకూడు
13, 14 ,, — మాయాబజార్

— విజయా

కర్నూలులో శ్రీ ఎన్. టి. రామారావుకు సన్మాన సన్నాహాలు

కర్నూలు ఫిబ్రవరి 27— "వద్మశ్రీ", "నటరత్న" శ్రీ ఎన్. టి. రామారావుకు వచ్చేనెల రెండవ తేదీన ఇక్కడ సన్మానించడానికి రాయలసీమ ప్రాంతం జిల్లాలకు చెందిన ప్రేమక సంఘాలు, ఎన్. టి. ఆర్. అభిమాన సంఘాలవారు కలసి పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ సన్మాన ఆహ్వాన సంఘానికి శ్రీ వి. వి. మోహన్ రెడ్డిని కన్వీనరుగా నియమించారు.

శ్రీ రామారావుకు "బంగారు కడియాన్ని" బహూకరిస్తారు. ఆయనను ఇరవీరులలో ఊరేగిస్తారు.

గుండెలోని ఆవేశాన్ని మంటలుగా మలచి మనకందించిన మానవులు

సంసారం సాగరం

గేయ రచయిత, మా గేయ బ్రహ్మ

డా॥ సి. నారాయణరెడ్డి

కేంద్ర ప్రభుత్వంచే సాహిత్య అకాడమీ అవార్డు అందుకుంటున్న ఈ ఉదయం మా హృదయం విప్పి అభినందిస్తున్నాం.

కె. రాఘవ,
దాసరి నారాయణరావు,
రమేష్‌నాయుడు,

మరియు

సాంకేతిక బృందం,
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్.

ప్రియ బాంధవులు

డా॥ సి. నారాయణరెడ్డి

కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి నందుకుంటున్న సమయాన

ఇవే మా

చందన

అభినందనలు

గిరిబాబు,
జయంతి,
రమేష్ నాయుడు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము: ప్రజాపనులశాఖ, రహదారులు–భవనములు

